

చీనీ టన్ను రూ.36 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.36 వేలు పలికాయి.



నూతన ఓటర్లకు ఎపిక్ కార్డులు

కొత్త ఓటరుగా నమోదైన వారితో పాటు కార్డులో వివరాలు మార్చుకున్న ఓటర్లకు ఎపిక్ కార్డులు జారీ అయ్యాయి.

8లో

గరిష్టం/కనిష్టం 45.3°/24.2°

జిల్లావ్యాప్తంగా మంగళవారం ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఉక్కపోతతో జనం అల్లాడిపోయారు. అన్ని ప్రాంతాల్లో గాలులు 8 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో వీచాయి.

న్యూస్‌రీల్

డిగ్రీ ఫలితాల విడుదల



ఫలితాలను విడుదల చేస్తున్న ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ కే. హుస్సేన్ రెడ్డి

అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన డిగ్రీ మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను మంగళవారం వీసీ ప్రొఫెసర్ కే. హుస్సేన్ రెడ్డి విడుదల చేశారు. ఫలితాలు జ్ఞానభూమి పోర్టల్‌లో అందుబాటులో ఉంచారు. 11,557 మంది ఐదో సెమిస్టర్ రాయగా 8,504 (73.58 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకటో సెమిస్టర్ 9,347 మంది రాయగా 4,640 మంది , మూడో సెమిస్టర్ 7,072 మంది రాయగా 3,415 మంది ఉత్తీర్ణత సాధించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎంవీ లక్ష్మయ్య, డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్స్ ప్రొఫెసర్ జీవీ రమణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కే. శ్రీరాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాగల నాలుగు రోజులు మరింత వేడి

అనంతపురం అగ్రికల్చర్: రాగల నాలుగు రోజులు వేడి వాతావరణం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నట్లు రేకులకుంట వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ బి.సహదేవరెడ్డి, డాక్టర్ జి.నారాయణ స్వామి తెలిపారు. భారత వాతావరణ శాఖ అందించిన సమాచారం మేరకు అనంతపురం, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ జిల్లాల పరిధిలో ఉష్ణోగ్రతలు పెరగడం, వడగాల్పుల తీవ్రత అధికంగా ఉండవచ్చన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వడదెబ్బ బారి నుంచి తప్పించుకోవాలంటే మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకపోవడం మంచిదని సూచించారు.

టీడీపీ ప్రచారంలో 'ఉపాధి' ఉద్యోగి



టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుతో నరసింహాచారి (వృత్తంలోని వ్యక్తి)

కళ్యాణదుర్గం: స్థానిక ఎస్టీ కాలనీలో టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుతో కలసి మంగళవారం ఎన్నికల ప్రచారంలో ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నరసింహాచారి పాల్గొన్నారు. కణేకల్లు మండలంలో పనిచేస్తున్న నరసింహాచారి విధులకు డుమ్మా కొట్టి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం చర్చనీయాంశమైంది.

సాగులో సామాజిక న్యాయం

- డ్రిప్, స్ప్రింక్లర్ల పంపిణీలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జగన్ సర్కారు పెద్దపీట
- 4,201 మంది ఎస్సీ, ఎస్టీలకు రూ.29 కోట్లకు పైగా రాయితీ
- 90 శాతం రాయితీతో డ్రిప్, 55 శాతం రాయితీతో స్ప్రింక్లర్లు
- వాణిజ్య, ఉద్యాన పంటల సాగుతో మెరుగుపడిన జీవనప్రమాణాలు



డ్రిప్ ద్వారా వేరుశనగ సాగు చేసిన ఆవులదట్లకు చెందిన ఎస్టీ మహిళా రైతు సరళాబాయి



రాయదుర్గం సమీపంలో డ్రిప్ ద్వారా కర్బూజా సాగు

అనంతపురం అగ్రికల్చర్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో సామాజిక న్యాయానికి పెద్ద పీట వేసింది. మరీ ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇచ్చింది. ఈ క్రమంలో బిందు, తుంపర (డ్రిప్, స్ప్రింక్లర్లు) పరికరాల మంజూరులో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన రైతులకు అగ్రపీఠం వేసింది. ఐదెకరాల్లోపున్న చిన్న సన్నకారు ఎస్సీ, ఎస్టీ రైతులందరికీ డ్రిప్ యూనిట్లపై 90 శాతం, స్ప్రింక్లర్ సెట్లపై 55 శాతం రాయితీ వర్తింపజేసింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఆర్‌బీకే వేదికగా ఎస్సీ, ఎస్టీ రైతులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు, రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. 2023 మినహా మిగతా నాలుగేళ్లూ విస్తారంగా వర్షాలు కురవడం, భూగర్భజలాలు గణనీయంగా పెరగడం, కొత్తగా బోర్లు వేసిన వారికి సమృద్ధిగా నీళ్లు పడటం, వైఎస్సార్ జలసిరి పథకం అమలు చేస్తుండటంతో ఇంతకాలం కూలీలుగా పనిచేసిన ఎస్సీ, ఎస్టీ రైతులు చాలా మంది ప్రస్తుతం వాణిజ్య పంటలతో పాటు కూరగాయలు, పండ్లతోటల సాగుపై దృష్టి సారించారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ డ్రిప్ పరికరాలు వారికి బాగా ఉపయోగపడుతున్నాయి.

4,201 మంది ఎస్సీ, ఎస్టీలకు పరికరాలు

వైఎస్సార్ సీపీ సర్కారు హయాంలో 4,201 మంది ఎస్సీ, ఎస్టీ రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు మంజూరు చేశారు. వాటి పూర్తి విలువ రూ.34.40 కోట్లు ఉండగా అందులో రూ.29.05 కోట్లు మేర రాయితీ ప్రభుత్వం భరించడం విశేషం. ఎస్సీ, ఎస్టీ రైతులు తమ వాటా కింద 10 శాతం చెల్లించారు. రైతులు కోరుకున్న కంపెనీల నుంచి నాణ్యమైన పరికరాలు సకాలంలో అందించడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4,655 హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగు చేస్తూ ఆర్థికంగా గట్టెక్కారు. అనంతపురం జిల్లాలో 2,656 మంది ఎస్సీ, ఎస్టీ రైతులకు సూక్ష్మసాగు సేద్యం పరికరాలపై రూ.19.49 కోట్లు రాయితీ భరించగా, శ్రీసత్యసాయి జిల్లా పరిధిలో 1,545 మంది రైతులకు రూ.9.56 కోట్ల రాయితీ వర్తింపజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తమకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తుండటంపై ఎస్సీ, ఎస్టీ వర్గాలు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నాయి.

అనంతపురం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ రైతులకు అందించిన డ్రిప్,స్ప్రింక్లర్ యూనిట్లు ఇలా..

సంవత్సరం	డ్రిప్, స్ప్రింక్లర్లు	ఎస్సీ,ఎస్టీ రైతులు	విలువ(రూ.లలో)	రైతులకు రాయితీ(రూ.లలో)
2019-20	1,250 హెక్టార్లు	1,064 మంది	8.17 కోట్లు	7.44 కోట్లు
2022-23	955 ,,	866 కోట్లు	7.89 కోట్లు	6.45 కోట్లు
2023-24	771 ,,	726 కోట్లు	6.73 కోట్లు	5.59 కోట్లు
మొత్తం	2,976 హెక్టార్లు	2,656 మంది	22.80 కోట్లు	19.49 కోట్లు

శ్రీ సత్యసాయి జిల్లాలో..

సంవత్సరం	డ్రిప్, స్ప్రింక్లర్లు	ఎస్సీ,ఎస్టీ రైతులు	విలువ(రూ.లలో)	రైతులకు రాయితీ(రూ.లలో)
2019-20	573 హెక్టార్లు	504 మంది	3.92 కోట్లు	3.56 కోట్లు
2022-23	584 ,,	561 కోట్లు	3.96 కోట్లు	3.07 కోట్లు
2023-24	522 ,,	480 కోట్లు	3.70 కోట్లు	2.91 కోట్లు
మొత్తం	1,679 హెక్టార్లు	1,545 మంది	11.60 కోట్లు	9.56 కోట్లు

పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు



మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్, చిత్రంలో కమిషనర్ మేఘ స్వరూప్

అనంతపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈ నెల 13న జరగనున్న పోలింగ్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు చెప్పారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను వారి సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో తాడిపత్రి నియోజకవర్గం నుంచి 18 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారన్నారు. ఈ నియోజకవర్గానికి అదనంగా మరో బ్యాలెట్ యూనిట్ అవసరమవుతుందన్నారు. నియోజకవర్గంలో 274 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 20 శాతం అదనంతో ఇప్పటికే 331 బ్యాలెట్ యూనిట్లను కేటాయించామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు 16 మంది కంటే ఎక్కువ మంది అభ్యర్థులు తాడిపత్రిలో పోటీ చేస్తున్నందున, ఈ అసెంబ్లీ నియోజకవర్గానికి 20 శాతం అదనంతో మరో 329 బ్యాలెట్ యూనిట్లు కేటాయిస్తూ ర్యాండమైజేషన్ చేపట్టామన్నారు. నియోజకవర్గానికి మొత్తం 660 బ్యాలెట్ యూనిట్లు కేటాయించినట్లు వివరించారు. సమావేశంలో నగర పాలక కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, పార్టీల ప్రతినిధులు శ్రీనివాసులు, బషీర్ అహమ్మద్, పవన్ కుమార్, అంజయ్య, ఇమామ్‌వలి, ఈశ్వరప్రసాద్, షేక్ మసూద్ వలి తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

- అధికారులకు పరిశీలకులు మనీష్ సింగ్, అజయ్ నాథ్ ఝ ఆదేశం
- కౌంటింగ్ కేంద్రాల పరిశీలన



అధికారులకు సూచనలిస్తున్న పరిశీలకుడు అజయ్ నాథ్ ఝ, చిత్రంలో మరో పరిశీలకుడు మనీష్ సింగ్, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్, కమిషనర్ మేఘ స్వరూప్

అనంతపురం అర్బన్: ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల్లో ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు అజయ్ నాథ్ ఝ, మనీష్ సింగ్, పోలీసు పరిశీలకుడు రవి కుమార్ సూచించారు. జేఎన్‌టీయూలో ఏర్పాటు చేయనున్న కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, రిసెప్షన్ సెంటర్లను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్‌తో కలిసి మంగళవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రాల్లో మౌలిక వసతులు,ఫర్నీచర్,బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. పోలింగ్ పూర్తయ్యాక నియోజకవర్గాల నుంచి స్ట్రాంగ్ రూమ్‌కు ఈవీఎంలను తరలించే బస్సుల రాకపోకలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా రూట్ క్లియర్‌గా ఉంచాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో వేగవంతమైన ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీసు బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు. అంతకు ముందు జేఎన్‌టీయూ కాన్ఫరెన్స్ హాలులో సర్వీసు ఓటరు రిజిస్ట్రేషన్, ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఈటీపీబీఎంఎస్) గురించి పరిశీలకులకు కలెక్టర్, ఎన్ఐసీ డీఐఓలు వివరించారు. కార్యక్రమంలో నగర పాలక కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, ఏఎస్పీలు విజయభాస్కర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు జి.వెంకటేష్, రాణి సుస్మిత, వి.శ్రీనివాసులురెడ్డి, రాంభూపాల్ రెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, డీఎస్పీ వీర రాఘవ రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ ఓబుళరెడ్డి, తహసీల్దారు శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు: ఎస్పీ



సీఐ శివరాముడుతో మాట్లాడుతున్న ఎస్పీ అమిత్ బర్దర్

కూడేరు: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సాగేలా అన్ని చర్యలూ చేపడుతున్నట్లు ఎస్పీ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన కరుట్లపల్లి, చోళసముద్రం, జల్లిపల్లి, కొర్రకోడు గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కడా రాళ్లు, కర్ర కుప్పలు లేకుండా చూడాలని సీఐ శివరాముడిని ఆదేశించారు. నాలుగు గ్రామాల్లో రౌడీ షీటర్లు ఉన్నారా అని ఆరా తీశారు. గతంలో ఎన్నికల సందర్భంగా గొడవలు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కల్గించిన వారిని బైండోవర్ చేయాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాల్లో స్పెషల్ పార్టీ పోలీసులు ఉంటారని, ప్రజలు స్వేచ్ఛగా ఓటు వినియోగించుకునేలా చూడాలని సీఐకి సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు తాగునీరు, గాలి, వెలుతురు, ర్యాంప్ వంటి మౌలిక వసతులు ఉండేలా చూడాలన్నారు.

నేటి నుంచి రేషన్ పంపిణీ

అనంతపురం అర్బన్: బియ్యం, నిత్యావసర సరుకులను బుధవారం నుంచి పంపిణీ చేస్తారని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. పంపిణీ ప్రక్రియ సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని తహసీల్దార్లు, సీఎస్‌డీటీలను ఆదేశించామన్నారు. కార్డులోని ప్రతి సభ్యునికి 5 కిలోలు, అంత్యోదయ కార్డుదారుకు 35 కిలోల ఫోర్టిఫైడ్ బియ్యం ఉచితంగా ఇస్తారన్నారు. చక్కెర ఏఏవై కార్డులకు కిలో రూ.13.50, మిగతా కార్డుదారులకు అర కిలో రూ.17 ప్రకారం అందిస్తారన్నారు. రాగులు, జొన్నలను ఎండీయూ వాహనం ద్వారా ఇళ్లవద్దనే పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.

ఓటమి భయంతోనే టీడీపీ రౌడీయిజం



వైఎస్సార్‌సీపీ నాయకుడు గుజ్జల నగేష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

- నగరంలో ఎన్నడూ ఇలాంటి నేర సంస్కృతి లేదు
- ఎమ్మెల్యే అనంత ధ్వజం
- వైఎస్సార్ సీపీ నాయకుడు గుజ్జల నగేష్‌కు పరామర్శ

అనంతపురం కార్పొరేషన్: ఎన్నికల్లో ఓటమి తప్పదని గుర్తించిన టీడీపీ అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ రౌడీ రాజకీయాలకు తెరలేపాడని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అనుచరుల దాడిలో గాయపడి స్థానిక సర్వజనాస్పత్రిలో చికిత్స పొందుతున్న వైఎస్సార్ సీపీ నాయకుడు గుజ్జల నగేష్‌ను మంగళవారం ఆయన పరామర్శించారు. నగేష్ భార్య ఆదెమ్మ, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అధైర్య పడాల్సిన పనిలేదని, అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. నగేష్‌కు మెరుగైన వైద్య సేవలందించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వర రావుకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ఓ హత్య కేసులో నిందితుడన్నారు. ఓటమి భయంతో ప్రజలు, వైఎస్సార్‌సీపీ నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడన్నారు. గతంలో ఎన్నడూ అనంతపురం నియోజకవర్గంలో ఇలా దాడులకు దిగిన పరిస్థితులు లేవన్నారు. నేరచరిత్ర కలిగిన దగ్గుపాటికి టీడీపీ టికెట్ కేటాయించడంతోనే నగరంలో అరాచక సంస్కృతి ప్రవేశించిందన్నారు. ఎక్కడైనా ఎవరైనా ప్రశ్నిస్తే దాడులు చేయించేందుకు రౌడీలతో కలిసి దగ్గుపాటి ప్రచారం చేస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ గాలి బలంగా వీస్తోందని, ఈ విషయాన్ని గుర్తించిన చంద్రబాబు రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు యత్నిస్తున్నారన్నారు. ఆయన ఆదేశాల మేరకే నగరంలో టీడీపీ గూండాలు రెచ్చిపోయారని దుయ్యబట్టారు. అనంతరం ఎస్పీ అమిత్ బర్దర్‌ను ఎమ్మెల్యే అనంత కలిశారు. భూ కబ్జాదారులు, హత్య కేసు నిందితులపై ప్రత్యేక దృష్టి సారించాలని విన్నవించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ వసీం, టీటీడీ బోర్డు సభ్యులు అశ్వర్థనాయక్, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, సైపుల్లాబేగ్, శ్రీదేవి, కృష్ణవేణి, వైఎస్సార్ సీపీ నేతలు అనంత చంద్రారెడ్డి, భీమిరెడ్డి, భూమిరెడ్డి మహానంద రెడ్డి, పెన్నోబులేసు, నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

ఈసీ సూచనలు పాటించాలి

అనంతపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలు, సూచనలు తప్పక పాటించాలని ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్ సూచించారు. ఎన్నికలపై మంగళవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్‌తో కలిసి ఎన్నికల సాధారణ పరిశీలకులు మనీష్ సింగ్, అజయ్ నాథ్ ఝ, పోలీసు పరిశీలకుడు రవికుమార్, వ్యయ పరిశీలకులు విలాష్ వి.షిండే, నితిన్ అగర్వాల్, రాందాస్ టి కాలే పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. అభ్యర్థులు ఈసీ వెబ్‌సైట్‌ను తరచూ సందర్శిస్తూ ఉండాలన్నారు. అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థులు రూ.40 లక్షలు, పార్లమెంట్‌కు పోటీ చేసే అభ్యర్థులు రూ.95 లక్షల వరకు ఎన్నికల ఖర్చు చేయవచ్చన్నారు. ప్రతి అభ్యర్థి తమ ఎన్నికల ఖర్చు వివరాలు సమర్పించాలని చెప్పారు. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు తాము అందుబాటులో ఉంటూ ఫిర్యాదులు స్వీకరిస్తామని పరిశీలకులు తెలిపారు. ఫోన్ ద్వారానైనా ఫిర్యాదు తెలియజేవచ్చన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక కమిషనర్ మేఘ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

యువ ఓటర్లు @ 49,234

అనంతపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో 49,234 మంది యువత తొలిసారిగా ఓటేయనున్నారు. 18–19 ఏళ్ల మధ్య వయసుండి ఓటుహక్కు పొందిన వీరు, ఈ ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. జిల్లాలోని 8 నియోజవర్గాల పరిధిలో తొలిసారిగా ఓటు వేయనున్న ఓటర్ల వివరాలను మంగళవారం అధికారులు వెల్లడించారు. ఇందులో అబ్బాయిలు 27,380 మంది, అమ్మాయిలు 21,850 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు నలుగురు ఉన్నారు.

అత్యధికంగా రాయదుర్గంలో...

యువ ఓటర్లు అత్యధికంగా రాయదుర్గం నియోజకవర్గంలో 6,959 మంది ఉన్నారు. ఆ తరువాత తాడిపత్రి నియోజకవర్గంలో 6,690 మంది, రాప్తాడు 6,609 మంది, అనంతపురం అర్బన్‌లో 6,140 మంది, గుంతకల్లులో 6,056, కళ్యాణదుర్గంలో 5,652 మంది, శింగనమలలో 5,596 మంది, ఉరవకొండ నియోజకవర్గంలో 5,532 మంది యువ ఓటర్లు ఉన్నారు.

నియోజకవర్గాల వారీగా యువ ఓటర్ల సంఖ్య ఇలా..

నియోజకవర్గం	అబ్బాయిలు	అమ్మాయిలు	థర్డ్ జెండర్	మొత్తం
రాయదుర్గం	3,931	3,026	2	6,959
ఉరవకొండ	3,076	2,456	0	5,532
గుంతకల్లు	3,337	2,718	1	6,056
తాడిపత్రి	3,807	2,882	1	6,690
శింగనమల	3,165	2,431	0	5,596
అనంతపురం	3,281	2,859	0	6,140
కళ్యాణదుర్గం	3,135	2,517	0	5,652
రాప్తాడు	3,648	2,961	0	6,509
మొత్తం	27,380	21,850	4	49,234

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందవేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద తన రిజిస్టర్డు ఆఫీసును మరియు బ్రాంచి ఆఫీస్ చిరునామా : రాజ్‌విహార్ హోటల్ పైన, మెయిన్ రోడ్డు, గుంతకల్ లో మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నమోదుకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు)

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందవేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం : గుంతకల్   సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

టీడీపీది మోసపూరిత మేనిఫెస్టో

- హామీల అమలుకు నిధులెక్కడ నుంచి తెస్తారో బాబు చెప్పాలి
- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం ఎడ్యుకేషన్: దేశ వ్యాప్తంగా 120 కోట్ల జనాభా సంక్షేమానికి రూ.10లక్షల కోట్లు ఖర్చు చేస్తామని బీజేపీ పెద్దలు హామీనిస్తే, కేవలం 5 కోట్ల జనాభా ఉన్న ఏపీలో రూ. 6 లక్షల కోట్లు వెచ్చిస్తానంటూ చంద్రబాబు ఇచ్చిన హామీ పూర్తి మోసపూరితమని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం అనంతపురంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో మోసపూరితంగా ఉందని మండిపడ్డారు. దేశానికంతటికీ కలిపి ఒక మేనిఫెస్టోను బీజేపీ విడుదల చేస్తే, ఆ పార్టీతో భాగస్వామిగా ఉన్న టీడీపీ మాత్రం మరో మేనిఫెస్టో విడుదల చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉమ్మడి మేనిఫెస్టోలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఫొటోలు మాత్రమే ఉన్నాయని, బీజేపీ వాళ్ల ఫొటోలు లేకుండా పోయాయంటే బాబు హామీలపై వారికి నమ్మకం లేదనే విషయం అర్థమవుతోందన్నారు. టీడీపీ మేనిఫెస్టో విడుదల సమయంలో ఆ ప్రతిని ముట్టుకోవడానికి కూడా బీజేపీ ప్రతినిధి వెనుకాడిన విషయాన్ని ప్రజలంతా గమనించారన్నారు. చంద్రబాబు హామీలు అమలు చేయిస్తామని బీజేపీ పెద్దలతో ఉమ్మడి జిల్లాలో పోటీ చేస్తున్న ఏకైక బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ చెప్పించగలడా? అని ప్రశ్నించారు.

ప్రజా సంక్షేమానికి జగనన్న రూ.2.60 లక్షల కోట్లు ఖర్చు చేస్తేనే రాష్ట్రం అప్పుల పాలవుతోందని గగ్గోలు పెట్టిన చంద్రబాబు నేడు తాను అధికారంలోకి వస్తే రూ.6లక్షల కోట్లు ఎక్కడి నుంచి తెచ్చి ఖర్చు చేస్తారో, అప్పుడు రాష్ట్ర పరిస్థితి ఏమవుతుందో కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. గత టీడీపీ హయాంలో కనీసం 2 లక్షల ఉద్యోగాలు కల్పించలేని చంద్రబాబు, ఈ సారి అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించడం విశ్వసనీయంగా లేదన్నారు. 2014-19 మధ్య కనీసం రూ. 2 వేల కోట్లు కూడా నిరుద్యోగ భృతి ఇవ్వని వ్యక్తి రూ. 36 వేల కోట్లు ప్రకటించడం వాస్తవ విరుద్ధంగా ఉందన్నారు. జగనన్న పథకాలు అందుకున్న ప్రతి పేదవాడు ఇప్పటికే పూర్ టు రిచ్ దిశగా అడుగులు వేశారన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు కలిగితే ఉద్యోగులకు అండగా సీఎం జగన్ ఉంటారనే అంశాన్ని ఉద్యోగులూ గుర్తించాలన్నారు. ఎంత చేయగలుగుతామో అంతే జగనన్న చెబుతున్నారన్నారు. సమావేశంలో మాజీ మేయర్ రాగే పరుశురాం, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ధనుంజయయాదవ్ పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులకు అండగా సీఎం వైఎస్ జగన్

- వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ



మాట్లాడుతున్న శంకరనారాయణ

అనంతపురం టవర్‌క్లాక్: కుల వృత్తులపై ఆధారపడిన నాయీ బ్రాహ్మణుల ఆర్థిక ఎదుగుదలకు గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం వైఎస్ జగన్ బాటలు వేశారని, నామినేటెడ్ పోస్టుల్లోనూ సరైన ప్రాధాన్యతనిస్తూ అండగా నిలిచారని అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ తెలిపారు. అనంతపురంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, టీటీడీ బోర్డు సభ్యుడు యానాదయ్య, ఏపీ నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పుల్లయ్య, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, డీసీసీబీ మాజీ చైర్మన్ వీరాతో కలసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శంకరనారాయణ, అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణుల ఎదుగుదల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతనే మొదలైందన్నారు. బార్బర్ షాపులకు నెలకు 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఏటా రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. ఆలయాల పాలక మండలిలో అవకాశం, వాయిద్య కళాకారులకు ప్రభుత్వగుర్తింపు కార్డుల మంజూరు తదితర సంక్షేమ పథకాలతో నాయీ బ్రాహ్మణుల ఎదుగుదలకు బాటలు వేశారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో సమస్యలు ఏకరవు పెట్టినందుకు తోకలు కత్తరిస్తానంటూ నాయీ బ్రాహ్మణులను చంద్రబాబు కించపరిచేలా మాట్లాడరని గుర్తు చేశారు. మరోసారి ఈ తరహా కులదూషణ చేయకుండా ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చి నాయీ బ్రాహ్మణులకు సీఎం వైఎస్ జగన్ అండగా నిలిచారన్నారు. మంచి జరగాలంటే మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, కార్పొరేటర్ నాగార్జునరెడ్డి, నాయీ బ్రాహ్మణుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, నాయకులు విజయభాస్కర్, శివకుమార్, రామకృష్ణ, బంకు శీన, అరుణమ్మ, శివ, నాగేంద్ర, చంద్రశేఖర్, నగేష్, మంజు, సూరి పాల్గొన్నారు.

గుమ్మనూరుకు బుద్ధి చెప్పండి

- వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కావూరి



గుత్తి: భూ కబ్జాదారుడు, పేకాట క్లబ్‌ల నిర్వాహకుడైన గుంతకల్లు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఈ ఎన్నికల్లో గెలిస్తే గుంతకల్లు ప్రాంతం అల్లకల్లోలమవుతుందని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కావూరి గుణశేఖరరెడ్డి అన్నారు. గుత్తిలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. జయరాం వాస్తవ రూపం తెలుసుకున్న సీఎం వైఎస్ జగన్ ఈ ఎన్నికల్లో ఆయనను దూరం పెట్టారని, దీంతో రూ.కోట్లు చంద్రబాబుకు చెల్లించి గుంతకల్లు టికెట్ దక్కించుకున్న ఆయన ఈ మొత్తాన్ని ఆర్జించేందుకు ఇక్కడ కూడా భూ కబ్జాలు, పేకాట క్లబ్బుల నిర్వహణకు శ్రీకారం చుడతారన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఎన్నికల్లో గుమ్మనూరు జయరాంకు సరైన బుద్ధి చెప్పాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఆలూరు ప్రజలు తన్ని తరిమేస్తే ఇక్కడికి వచ్చి, తానేదో అమాయకుడినంటూ ఫోజులు ఇస్తున్నాడని మండిపడ్డారు. చంద్రబాబు విచక్షణ కోల్పోయి ప్రసంగాలు చేస్తున్నారని, జగన్‌ను చంపితే ఏమవుతుందని, రాళ్లతో దాడి చేయండని, గాజు ముక్కలతో పొడవాలని అంటూ ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తక్షణమే కేంద్ర ఎన్నికల కమిషన్ స్పందించి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలందరి ఆశీస్సులతో మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ బాధ్యతలు చేపట్టడం ఖాయమన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై దాడి



సీఐ నరేష్‌తో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై టీడీపీ నేతలు దాడి చేశారు. మంగళవారం ఉదయం ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ యువనేత ప్రణయ్‌రెడ్డి ఉరవకొండకు వచ్చారు. ఆ సమయంలో తన ద్విచక్ర వాహనానికి పార్టీ జెండా కట్టుకుని వస్తున్న వడ్డే వీధికి చెందిన ఆదిపై టీడీపీ నేతలు వడ్డె శ్రీకాంత్, కార్తీక్, హనుమంతు, శివకుమార్, లక్ష్మీనారాయణ దాడికి తెగబడ్డారు. ఘటనపై పోలీసులకు వైఎస్సార్‌సీపీ నాయకులు బసవరాజు, వడ్ల సలీం, సింగాడి ధనరాజ్, వళికేరి మల్లి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందుతో కలసి బాధితుడు ఫిర్యాదు చేశాడు.

నూతన ఓటర్లకు ఎపిక్ కార్డుల జారీ

అనంతపురం అర్బన్: ఓటరుగా నమోదైన వారితో పాటు జాబితాలో వివరాలు మార్పు చేసుకున్న వారికి సంబంధించి నూతన ఎపిక్ కార్డులు జిల్లాకు వచ్చాయి. వీటిని పోస్టల్ ద్వారా ఓటర్లకు చేరవేసేందుకు సిబ్బంది సిద్ధం చేస్తున్నారు. గత నెల 2 నుంచి అదే నెల 26వ తేదీ వరకు కొత్త ఓటరు నమోదు, వివరాల మార్పునకు 13,436 మంది దరఖాస్తు చేసుకోగా, వీరందరికీ ఎపిక్ కార్డులు మంజూరైనట్లు అధికారవర్గాలు తెలిపాయి. తొలి విడతగా ఏప్రిల్ 2 నుంచి అదే నెల 15 తేదీ వరకు 7,994 మందికి ఎపిక్ కార్డులు జారీ కాగా, వీటిని పోస్టల్ ద్వారా ఓటర్లకు చేరవేసేందుకు సిద్ధం చేస్తున్నారు. అలాగే ఏప్రిల్ 16 నుంచి 26వ తేదీ వరకు 5,442 మందికి సంబంధించిన ఎపిక్ కార్డులు రెండవ విడతలో రానున్నట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి.

ఉమ్మడి జిల్లా పోలీసుల జాయింట్ ఆపరేషన్



నాటుసారా స్థావరం వద్ద సెబ్ పోలీసులు

అనంతపురం: కర్నూలు - అనంతపురం జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లోని నాటుసారా స్థావరాలపై ఇరు జిల్లాల సెబ్ పోలీసులు మంగళవారం జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. జిల్లాలోని గుంతకల్లు, కర్నూలు జిల్లా పత్తికొండ సెబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విస్తృత తనిఖీలు చేపట్టి 2,900 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశారు. 4 కేసులు నమోదు నమోదు చేసి 70 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. గుండాల తండా, మొలకలపెంట తండాల పరిసర ప్రాంతాల్లో, మద్దికెర శివారులో నాటుసారా స్థావరాల కోసం జల్లెడ పట్టారు. సంయుక్త దాడుల్లో గుంతకల్లు, పత్తికొండ సెబ్ సీఐలు పురుషోత్తం, స్వర్ణలత, పత్తికొండ సెబ్ ఎస్‌ఐ కార్తీక్ పాల్గొన్నారు.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందవేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

క్లుప్తంగా

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



పథకాలను వివరిస్తున్న నాయకులు

ఆత్మకూరు: నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే ప్రకాష్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ వడ్డుపల్లి నరసింహారెడ్డి, సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం వడ్డుపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివారెడ్డి, ఓబిరెడ్డి,మహేష్, నారాయణస్వామి,కృష్ణారెడ్డి, శివశంకర్‌రెడ్డి, ఎర్రిస్వామి, పెన్నోబులేసు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ, ఉపాధి

అనంతపురం అగ్రికల్చర్: ప్రధానమంత్రి కౌశల్ కేంద్రం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు స్థానిక రాజురోడ్డులో ఉన్న కేంద్రం మేనేజర్ రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏటీఓ ప్రాజెక్టులో భాగంగా రోజుకు రెండు గంటలు చొప్పున మూడు నెలల పాటు బ్యాంకింగ్, ఫైనాన్సియల్, నెటవర్క్ ఇంజినీరింగ్, జాబ్‌రోల్స్‌పై శిక్షణ ఇస్తామన్నారు. అలాగే కంప్యూటర్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన కల్పిస్తామన్నారు. డిగ్రీ, ఇంటర్నషిప్ విద్యార్హత కలిగిన యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 93981 54460, 75696 59964 నంబర్లలో సంప్రదించాలన్నారు.

భక్తిశ్రద్ధలతో రేణుక యల్లమ్మ జాతర



బోనాలతో తరలివస్తున్న మహిళలు

అనంతపురం కల్చరల్: రేణుక యల్లమ్మ జాతర భక్తిశ్రద్ధలతో జరిగింది. చైత్ర శుద్ధ మంగళవారం అనంతపురం ఐదో రోడ్డులోని రేణుక యల్లమ్మ ఆలయం భక్తజన సంద్రంగా మారింది. అమ్మవారి సంకీర్తనలతో సందడి చేశారు. మహిళలు బోనాలు ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు హాస్టల్ మారెన్న, వీకే రావు, సిద్ధప్ప, ఉమేష్, నరసింహులు పాల్గొన్నారు.

అనంత ఖ్యాతి.. ప్రభవిల్లిన కీర్తి



- నాటి అనంత సాగరం... నేటి అనంతపురం
- వడియార్ వంశపు అనంతరసు పేరు మీద అనంతపురముగా నామకరణం
- రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటీష్ భారత సైన్యానికి వ్యూహాత్మక ప్రాంతం
- భారత రాష్ట్రపతిని అందించిన ఘనత అనంతపురానిదే
- సాంకేతిక విద్యకు చుక్కానిలా నిలుస్తున్న జేఎన్‌టీయూ(ఏ)

అనంతపురం: మొట్టమొదటి సారిగా క్రీ.పూ 258లో ఈ ప్రాంతాన్ని అశోకుడు పరిపాలించాడని చరిత్ర చెబుతోంది. ఆ తర్వాత నలలు ఏడవ శతాబ్దంలో మడకశిర తాలూకాలోని రత్నగిరి నుంచి పాలించారు. ఆ తరువాత నొలంబులు అనంతపురం జిల్లాను తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. ఈ నొలంబులు పల్లవ తెగకు చెందిన వారు. బళ్లారి నుంచి పాలిస్తున్న రాష్ట్రకూటులకు వీరు సామంతులు. గుత్తి వరకూ వీరి రాజ్యం విస్తరించి ఉండేది. పదో శతాబ్దంలో నొలంబులను జయించిన గంగరాజులు అనంతపురాన్ని స్వాధీనం చేసుకున్నారు. క్రీ.శ 1,258 నుంచి 16వ శతాబ్దం వరకు విజయనగరాధీశుల పాలనలో అనంతపురం ఉంది. బుక్కరాయల పేరు మీదుగా చెరువు తవ్వడంతో బుక్కరాయసముద్రం అనే పట్టణం ఏర్పడింది. ఈ ప్రాంతపు పట్టణానికి కర్ణాటకకు చెందిన వడియార్ వంశపు అనంతరసు అనే రాజు పేరు మీద అనంతపురం అనే పేరు వచ్చింది. క్రీ.శ 1,677లో ఈ ప్రాంతం మొగలుల పాలనలోకి వెళ్లింది. క్రీ.శ 1,723లో అసఫ్‌జాహీ వంశస్తులు దీనిని తమ పాలనలోకి తెచ్చుకున్నారు. 1,799లో జరిగిన మైసూర్ యుద్ధంలో నిజాం నవాబు దీనిని స్వాధీనం చేసుకున్నారు. సైన్య సహకార పద్ధతి వల్ల నిజాం నవాబు బ్రిటీష్ వారికి ఇచ్చేశాడు. 1,799లో దత్త మండలానికి (రాయలసీమతో కూడిన బళ్లారికి) కేంద్రంగా ఉండేది. అనంతపురానికి సర్ థామస్ మన్రో మొదటి కలెక్టర్. రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటీష్ భారత సైన్యానికి అనంతపురం వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగి ఉంది. ఆ తర్వాత 1,882లో బ్రిటీష్ వారు జిల్లాను ఏర్పాటు చేశారు. ఇప్పటి జేఎన్‌టీయూ క్యాంపస్‌ను అప్పట్లో ఆయుధ బంకరుగా వాడేవారు.

నియోజకవర్గ ప్రత్యేకతలు..

- సాంకేతిక విశ్వవిద్యాలయం అయిన జేఎన్‌టీయూ అనంతపురంలో ఉంది. 9 జిల్లాల్లో జేఎన్‌టీయూ అనంతపురం అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి.
- కరువు సీమలో కల్పతరువుగా ఎస్కేయూ విరాజిల్లు తోంది. ఈ విశ్వవిద్యాలయంలో సంప్రదాయబద్ధమైన కోర్సులతో పాటు ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

'అనంత' ఎన్నికల బరిలో 15 మంది

అనంతపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 15 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అనంత వెంకటరామిరెడ్డి, టీడీపీ అభ్యర్థిగా దగ్గుపాటి ప్రసాద్, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా కె.నాగరాజు పోటీలో ఉన్నారు. రిజిష్టర్డ్ రాజకీయ పార్టీలకు సంబంధించి జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా ఆకుల రాఘవేంద్ర, ఆల్ ఇండియా ఫార్వడ్ బ్లాక్ అభ్యర్థిగా కుమ్మెత సూర్యశేఖరరెడ్డి, సీపీఐ అభ్యర్థిగా సి.జాఫర్, ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ అభ్యర్థిగా భాస్కర్ తలారి, ఎస్‌యూసీఐ(సీ) అభ్యర్థిగా డి.రాఘవేంద్ర బరిలో నిలిచారు. ఇక స్వతంత్ర అభ్యర్థులుగా గడియారం మల్లికార్జున శర్మ, చిగిచెర్ల మల్లికార్జున, జయలక్ష్మి, శ్రీరంగరాజుల గోపినాథ్ రాయల్, వి.సుఏంద్ర రావు, వి.హరికుమార్ బరిలో ఉన్నారు.

ఏకైక నగరపాలక సంస్థ

అనంతపురం నగరపాలక సంస్థ జిల్లాలో ఏకైక నగరపాలక సంస్థ. రాయలసీమ ప్రాంతంలో ఒక కుగ్రామంగా పురుడుపోసుకున్న 'అనంతపురం' అంచెలంచెలుగా ఎదుగుతూ నగరపాలక సంస్థగా రూపాంతరం చెందింది. బ్రిటీష్ పాలన హయాంలో 'స్థానిక' పాలన హోదాను దక్కించుకుని అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ వచ్చింది. 145 సంవత్సరాలు స్థానిక పాలనలో సాగింది. 2014 దాకా 38 మంది మునిసిపల్ చైర్మెన్లు, ప్రత్యేకాధికారులు పాలించారు. వీరిలో 15 మంది చైర్మెన్లు, 23 మంది ప్రత్యేకాధికారులు ఉన్నారు. 1,869లో బ్రిటీష్ ప్రభుత్వం అనంతపురానికి మునిసిపాలిటీ హోదా కల్పించింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం 1952లో చైర్మెన్ల వ్యవస్థ ప్రారంభమై, ఎన్నికల విధానం అమల్లోకి వచ్చింది.

రాయలసీమ రాజకీయ ఆణిముత్యం నీలం సంజీవరెడ్డి

మాజీ రాష్ట్రపతి నీలం సంజీవ రెడ్డి అనంతపురం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తరిమెల నాగిరెడ్డి గెలుపొందారు. నీలం సంజీవ రెడ్డి జూలై 21, 1977లో భారత రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన భారత రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి ఒక్కరే కావడం గమనార్హం. నీలం సంజీవ రెడ్డి ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి ముఖ్యమంత్రిగా, లోక్‌సభ స్పీకర్‌గా, ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, మద్రాసు సంయుక్త రాష్ట్రాల్లో మంత్రి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేసి వివిధ పదవులను అలంకరించారు. లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికైన వెంటనే పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి అధికార, ప్రతిపక్షం మధ్య మంచి వాతావరణం ఏర్పరిచి, స్పీకర్ పదవికే వన్నె తెచ్చిన రాయలసీమ రాజకీయ ఆణిముత్యం నీలం సంజీవరెడ్డి.

ఓటర్ల వివరాలు..

1952లో జనాభా	52,280
ప్రస్తుతం నియోజకవర్గ మొత్తం ఓటర్లు	2,81,214
పురుషులు	1,37,708
మహిళలు	1,43,479
ఇతరులు	27

నియోజకవర్గ సమాచారం

- సచివాలయాలు: 74
- రైతు భరోసా కేంద్రాలు: 01
- వెటర్నరీ ఆస్పత్రులు: 01
- ఎంఎస్‌ఎంఈలు: 135
- వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్‌లు: 10

నియోజకవర్గ స్వరూపం

అనంతపురం అర్బన్ నియోజకవర్గం అనంతపురం జిల్లాలో అత్యంత ప్రాధాన్యత ఉన్న నియోజకవర్గం. జిల్లా కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలు, నాయకుల నివాసాలు ఈ నియోజకవర్గ పరిధిలోనే ఉంటాయి. గొప్ప కమ్యూనిస్టుగా పేరుగాంచిన తరిమెల నాగిరెడ్డి రెండు సార్లు (1952, 1967) శాసనసభకు, 1957లో అనంతపురం పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించారు. 1952లో తమ సమీప బంధువైన మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డిని ఓడించి ప్రజల్లో తనకున్న బలాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అనంత వెంకట్రామిరెడ్డి తండ్రి అనంత వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున 1972లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం 1978లో టీటీఎల్ఎస్ చౌదరి కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందారు. టీడీపీ ఏర్పాటైన తరువాత 1983లో దేవినేని నారాయణ స్వామి, 1985లో బలిజ సామాజిక వర్గానికి చెందిన ఎన్.రామకృష్ణ విజయం సాధించారు. 1989లో వైఎస్సార్ సన్నిహితులు బి.నారాయణ రెడ్డి కాంగ్రెస్ తరఫున, 1994లో సీపీఐ తరఫున కే.రామకృష్ణ విజయఢంకా మోగించారు. 1999లో కాంగ్రెస్ నుంచి బి.నారాయణ రెడ్డి ప్రభాకర్ చౌదరిపై గెలిచారు. 2004లో బి.నారాయణ రెడ్డి రహంతుల్లాపై గెలుపొందారు. 2009లో బి.నారాయణ రెడ్డి తమ్ముడు బి.గురునాథ రెడ్డి.. మహాలక్ష్మి శ్రీనివాస్‌పై విజయం సాధించారు. 2011లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2012 ఉప ఎన్నికల్లో బి.గురునాథ రెడ్డి తిరిగి మహాలక్ష్మి శ్రీనివాస్‌పై గెలిచారు. 2014లో ప్రభాకర్ చౌదరి గురునాథ రెడ్డిపై విజయం సాధించారు. 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అనంత వెంకట్రామి రెడ్డి, ప్రభాకర్ చౌదరిపై గెలుపొందారు. అనంతపురం నియోజకవర్గంలో ఒకటికంటే ఎక్కువ సార్లు గెలుపొందిన వారు ఇద్దరు. (తరిమెల నాగిరెడ్డి రెండు పర్యాయాలు, బి.నారాయణ రెడ్డి మూడు పర్యాయాలు). ప్రస్తుత ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి 1996, 1998, 2004, 2009 సంవత్సరాల్లో అనంతపురం లోక్‌సభ నుంచి నాలుగు దఫాలు ప్రాతినిధ్యం వహించారు. 2014లో వైఎస్సార్‌సీపీ తరఫున లోకసభకు పోటీ చేసి జేసీ దివాకర్ రెడ్డి చేతిలో 61,269 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2024లో వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన అనంత వెంకట్రామిరెడ్డి 28,698 ఓట్ల మెజార్టీతో ప్రభాకర్ చౌదరిపై ఘన విజయం సాధించారు.

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 2019 జూన్ నుంచి జనవరి 2024 వరకూ వివిధ పథకాల ద్వారా లబ్ధి

పథకం	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లలో)
వైఎస్సార్ రైతు భరోసా	459	1.69
పశునష్ట పరిహార పథకం	675	1.90
ఎస్సీ, ఎస్టీ గృహాలకు ఉచిత విద్యుత్	1,302	5.27
చిన్న తరహా పరిశ్రమలకు చేయూత	51	3.33
జగనన్న కాలనీ, ఏపీ టిడ్కో ఇళ్లు	2,304	112.10
జగనన్న చేదోడు	2,390	6.72
వైఎస్సార్ కాపు నేస్తం	1,143	4.64
ఈబీసీ నేస్తం	2,712	6.78
రేషన్ సరఫరా వాహనాలు	39	2.04
పీహెచ్‌సీల్లో మందుల పంపిణీ	259	0.23
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	16,867	32.75
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	8,648	4.36
వైఎస్సార్ సున్నా వడ్డీ	754	4.53
వైఎస్సార్ ఆసరా	559	15.44
బ్యాంకు లింకేజీ	742	111.09
వైఎస్సార్ బీమా	364	5.75
వైఎస్సార్ చేయూత	8,963	46.52
వైఎస్సార్ పింఛన్ కానుక	23,459	282.92
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం	1,647	4.27
వైఎస్సార్ జలకళ	7	0.09
జగనన్న విద్యా కానుక	23,951	12.47
అమ్మ ఒడి	37,714	93.39
జగనన్న గోరుముద్ద	21,917	6.71
విద్యార్థుల అలవెన్సు	80	0.24
అర్చకులకు ఆర్థిక సహాయం	74	0.04
వైఎస్సార్ నేతన్న నేస్తం	28	0.14
ఉద్యాన అభివృద్ధి	2,458	3.00
రాష్ట్రీయ కృషి వికాస్ యోజన	962	1.38
నవరత్నాలు పేదలకు ఇళ్లు	18,407	331.33
పరిశ్రమల పాలసీ	135	12.77
పీఎంఈజీపీ	129	4.45
ప్రధానమంత్రి మాతృవందన యోజన	6,203	3.13
జననీ సురక్ష యోజన	24,543	1.73
పోషణ యోజన	3,905	0.49
బ్యాంకు లింకేజీ (మెప్మా)	17,520	444.03
వైఎస్సార్ సున్నా వడ్డీ	34,578	16.44
వైఎస్సార్ ఆసరా	24,637	60.31
వైఎస్సార్ చేయూత	8,722	43.46
జగనన్న తోడు-పీఎం స్వానిధి	3,952	11.20
ఇమామ్-మౌజన్లకు గౌరవవేతనం	112	5.77
జగనన్న విదేశీ విద్యా దీవెన	1	0.18
పాస్టర్లకు గౌరవ వేతనం	52	0.054
బయో గ్యాస్	216	0.46
ఇంటి స్థలాలు	14,417	216.26
సీఎంఆర్ఎఫ్	102	0.65
లా నేస్తం	89	1.20
అగ్రి గోల్డ్	2,545	2.80
బోర్‌వెల్ తవ్వకాలు (ఎస్టీ కార్పొరేషన్)	5	0.06
బోర్‌వెల్ (ఎస్టీ కార్పొరేషన్)	10	0.05
సెరికల్చర్ షెడ్	1	0.02
జగనన్న విదేశీ విద్యా దీవెన	1	0.10
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	25,376	52.87
జగనన్న వసతి దీవెన	8,803	28.72
జగనన్న విద్యా దీవెన	8,661	44.87
ప్రభుత్వ వసతి గృహాలు	1,348	5.28
జగ్జీవన్ జ్యోతి పథకం	3,910	4.21
వైఎస్సార్ వాహన మిత్ర	2,271	7.23
	మొత్తం	రూ.2,069 కోట్లు

అభివృద్ధి చూసి ఆదరించండి



పాలచెర్ల రోడ్డు షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి శాంతకు గజమాలతో స్వాగతం

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రాప్తాడు: ఈ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించి ఆదరిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చూసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పాలచెర్ల, భోగినేపల్లి గ్రామాల్లో ఎన్నికల విభాగం మండల ఇన్‌చార్జి చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు, బీసీ సెల్ నాయకులు పసుపుల ఆది, చిట్రా వెంకటేష్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు ఎమ్మెల్యేకు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి పథకాలను వివరించారు. ప్రతి గ్రామంలోనూ ప్రచారానికి భారీగా ప్రజలు తరలివచ్చి సీఎం వైఎస్ జగన్‌పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. మే 13న జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మ, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 25 ఏళ్లుగా పరిటాల కుటుంబం రాజకీయాల్లో ఉన్నా ప్రజలకు చేసేందేమీ లేదన్నారు. ప్రతి పనిలో దోచుకుని దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారన్నారు. పరిటాల సునీత తమ బంధువులను ఒక్కోక్క మండలానికి ఇన్‌చార్జిగా నియమించి దోచుకున్నారన్నారు. దీంతో 2019 ఎన్నికల్లో ప్రజలు పరిటాల కుటుంబానికి తగిన బుద్ధి చెప్పారన్నారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో కూడా పరిటాల సునీతను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గొర్రెలు, మేకల సొసైటీ చైర్మన్ పసుపుల నరసింహ గౌడ్, బుక్కచెర్ల సొసైటీ చైర్మన్ కుర్లపల్లయ్య, మండల కన్వీనర్ శేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకులు బండి శ్రీనివాసులు, సదానంద రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బిల్లే అభిలాష, చాగంటి నారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గరుగు నారాయణ, మేకానిక్ శీనప్ప, ఆనంద్ రెడ్డి, రామకృష్ణ, కేశవయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

రాప్తాడు: మండలంలోని పాలచెర్లకు చెందిన టీడీపీ నాయకులు బోయ నాగరాజు, సూరం ముత్యాలన్న టీడీపీని వీడారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు చూసి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బండి శ్రీనివాసులు, మదుసూధన్ రెడ్డి, సదానంద రెడ్డి, బిల్లే అభిలాష తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో జోరుగా ప్రచారం

రాప్తాడురూరల్: అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామంలో మంగళవారం రాత్రి హిందూపురం వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బోయ శాంత, రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారానికి భారీ స్పందన లభించింది. గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికారు. మహిళలు గుమ్మడికాయలతో దిష్టి తీసి హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు మంచి జరగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. చంద్రబాబు అమలుకు సాధ్యంకాని హామీలు ఇచ్చి మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి హిందూపురం ఎంపీగా బోయ శాంత, రాప్తాడు ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జంగాలపల్లిలో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ మేయర్ రాగే పరుశురాం, వైఎస్సార్‌సీపీ నాయకురాలు శివబాల, పార్టీ మండల కన్వీనర్ గోవింద రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి నాగేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు చంద్రకుమార్, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, కందుకూరు సర్పంచ్ ప్రశాంత్‌కుమార్ మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రేవతిపెద్దప్ప, ఉప సర్పంచ్ కేపీ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

వలంటీర్ల రాజీనామా

ఆత్మకూరు: మండలంలోని గొరిదిండ్ల గ్రామానికి చెందిన నలుగురు గ్రామ వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. ఎంపీడీఓ దశరథరామయ్యకు రాజీనామా పత్రాలు అందజేశారు. తమ సేవలను అడ్డుకుంటున్న టీడీపీకి బుద్ధి చెప్తామన్నారు.

నేడు 'ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ'

అనంతపురం కార్పొరేషన్: నగరంలోని 23వ డివిజన్‌లో బుధవారం ఉదయం 6 గంటలకు ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. డివిజన్‌లోని శివకోటి ఆలయం నుంచి కార్యక్రమం మొదలవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్‌సీపీతోనే మైనార్టీలకు మేలు



ఓటు అభ్యర్థిస్తున్న మేయర్ వసీం

అనంతపురం సెంట్రల్: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలకు జరిగిన మేలును ప్రతి ఒక్కరూ గుర్తించాలని మేయర్ మహమ్మద్ వసీం పిలుపునిచ్చారు. మంగళవారం రామకృష్ణ కాలనీలో మజీద్ ఉమర్ మసీదు ప్రాంతంలో ప్రచారం చేపట్టారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు అనంత వెంకట్రామిరెడ్డి, మాలగుండ్ల శంకరనారాయణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా విద్య, ఉద్యోగాల్లో ముస్లింలకు మేలు జరిగిందని వివరించారు. వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైపుల్లాబేగ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు షెక్షావలి, షబ్బీర్, ఏవన్ రఫీ, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

రూ.125 కోట్లతో పంచాయతీల అభివృద్ధి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన మైనార్టీ నాయకులు


- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం కార్పొరేషన్: నగర ప్రజలు ఇబ్బందులు పడకుండా నీటి సరఫరా చేస్తున్నాం. అలాగే అనంతపురం రూరల్ పరిధిలోని నాలుగు పంచాయతీలకు పీఏబీఆర్ నీరు అందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం రూరల్ పంచాయతీ పరిధిలోని టీవీ టవర్ ప్రాంతం, రామకృష్ణా కాలనీలో ఇంటింటికీ వైఎస్సార్ సీపీ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి శంకర నారాయణను గెలిపించాలని ప్రజకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలు వైఎస్సార్‌సీపీకి బ్రహ్మరథం పట్టారు. అనంతపురం నియోజకవర్గంలోని వివిధ పంచాయతీల పరిధిలో రూ.125 కోట్లతో అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతపురం రూరల్‌లో రూ.25 కోట్లు, రుద్రంపేటలో రూ.41 కోట్లు, ఏ నారాయణపురంలో రూ.43 కోట్లు, రాజీవ్ కాలనీలో రూ.16 కోట్లతో అభివృద్ధి పనులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అందులో ఇంకా కొన్ని పనులు జరుగుతున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూరల్ పంచాయతీలకు పీఏబీఆర్ నీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ అనంతపురం, హిందూపురం నియోజకవర్గాల డిప్యూటీ రీజినల్ కో-ఆర్డినేటర్ రాగే పరుశురాం, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణ, అనుబంధ సంఘాల అధ్యక్షులు కొర్రపాడు హుస్సేన్ పీరా, ఉమ్మడి మదన్‌మోహన్ రెడ్డి, ఎగ్గుల శ్రీనివాసులు, సైపుల్లాబేగ్, శ్రీదేవి, కృష్ణవేణి, జేసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ వెన్నం శివారెడ్డి, కన్వీనర్ చింతా సోమశేఖర్ రెడ్డి, అనంతపురం రూరల్ ఉప సర్పంచ్ సుమిత్ర, అనంతపురం రూరల్ పంచాయితీ మాజీ సర్పంచ్ నరసింహులు, నాయకులు హనుమంత రెడ్డి, నగేష్, మహేష్, అంబటి నిఖిల్ రెడ్డి, విజయ్ కుమార్, మోక్షిత్ స్కూల్ సుబ్బారెడ్డి, వేణు, నాగార్జున, మహానందరెడ్డి, నాగార్జున రెడ్డి, మల్లెల వేణు, అనిల్‌కుమార్ గౌడ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ మైనార్టీ విభాగం జిల్లా అధికార ప్రతినిధి

అనంతపురం కార్పొరేషన్: బీజేపీ, టీడీపీ, జనసేన కలయికను జీర్ణించుకోలేని టీడీపీ మైనార్టీ విభాగం నాయకులు.. ఆ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ముస్లిం మైనార్టీలకు న్యాయం జరుగుతుందని భావించి, వైఎస్సార్‌సీపీ వైపు మొగ్గు చూపుతున్నారు. మంగళవారం టీడీపీ మైనార్టీ విభాగం జిల్లా అధికార ప్రతినిధి, టీడీపీ అనంతపురం అర్బన్ నియోజకవర్గ క్లస్టర్ పరిశీలకుడు జేఎం బాషా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అలాగే హాజీ జాఫర్, మొహియుద్దీన్, టీఎన్‌టీయూసీ కార్పెంటర్స్ అసోసియేషన్ షఫీ, నగర కార్యదర్శి సాదిక్, హాజీ మహమ్మద్ రహంతుల్లా, నౌషాద్, షాకీర్, ఖలీద్, సుబహాన్, ఆజం, సాదిక్, ఫైజన్, మోహిద్, తౌసిఫ్, షాహిద్, తదితరులు టీడీపీని వీడారు. కార్యక్రమంలో మేయర్ వసీం, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గౌస్‌బేగ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైపుల్లాబేగ్, జేసీఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు జిలాన్, అంజాద్, మారుతీనాయుడు, విద్యాసాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరిటాల సునీతకు ఎదురుదెబ్బ



ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లి గ్రామస్తులు



ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన రామగిరి మండలం ఎమ్‌సీ పల్లి గ్రామస్తులు

ఆత్మకూరు: ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన మేనిఫెస్టో, జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు మళ్లీ వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టేందుకు సిద్ధం అయ్యారు. మంగళవారం తోపుదుర్తిలో చెన్నేకొత్తపల్లి, రామగిరి మండలాలకు చెందిన టీడీపీ నాయకులు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లి గ్రామానికి చెందిన సాకే నల్లప్ప, పూజారి పెద్దిరాజు, పూజారి నరసింహులు, పూజారి చంద్రాయుడు, పూజారి వెంకటన్న, పూజారి శ్రీరాములు, సాకే నరసింహులు, సాకే నల్లప్ప, సాకే శివయ్య, సాకే వెంకట్రాముడు, బిల్లే నారాయణ స్వామి, గిరిక చెన్నకేశవులు, సాకే భోభారాణి, కుమ్మర లక్ష్మన్న, ఎర్రపల్లి కొండయ్య, ముత్యాల శంకర్‌నారాయణ తదితర 20 కుటుంబాలు ఉన్నాయి. రామగిరి మండలం ఎమ్‌సీ పల్లి గ్రామానికి చెందిన మారుతి, అనిల్ ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు పార్టీలో చేరారు.

పోస్టల్ బ్యాలెట్‌కు రశీదు ఇవ్వాలి

అనంతపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ అంశంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్‌కు ఏపీ రాష్ట్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విజయభాస్కర్, ఇతర నాయకులు విన్నవించారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు ఫారం-12ను సంబంధిత అధికారులకు అందజేసినా రశీదు ఇవ్వకపోవడం వల్ల సమస్య ఉత్పన్నం అవుతోందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగరాజు, వెంకటేష్, జోషి, పోతులయ్య పాల్గొన్నారు.

ఆందోళన వద్దు..

ఏ జిల్లాలో లేని విధంగా పోస్టల్ బ్యాలెట్ కోసం ఇక్కడ ప్రత్యేక చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఉద్యోగికి ఫోన్ కాల్, మెసేజ్ రూపంలో సమాచారం అందజేస్తామన్నారు. ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

టీడీపీ మేనిఫెస్టోను చూసి మోసపోవద్దు


నారాయణపురంలో విశ్వేశ్వర రెడ్డికి హారతులు పడుతున్న మహిళలు


నారాయణపురంలో విశ్వేశ్వర రెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న పార్టీ నాయకులు

• ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర రెడ్డి

కూడేరు: అమలు కాని హామీలతో తయారైన టీడీపీ మేనిఫెస్టోను చూసి మోసపోవద్దని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం ఆయన పి.నారాయణపురం, కరుట్లపల్లి, కడదరకుంట గ్రామాల్లో ప్రచారం చేశారు. అడుగడుగునా ప్రజలు, పార్టీ నేతలు పూల వర్షం కురిపిస్తు బ్రహ్మరథం పట్టారు. పి.నారాయణపురంలో పార్టీ నేతలు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పయ్యావుల కేశవ్ రైతు ద్రోహి అన్నారు. ముద్దలాపురం, ఇప్పేరు చెరువులకు పిల్ల కాలువల ద్వారా నీరు పోకుండా తన పార్టీ వారితో పూడ్పించి రైతులకు తీరని అన్యాయం చేశాడన్నారు. కేశవ్ మాదిరి ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే వ్యక్తిని కాదు.. ఎప్పుడూ అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలు పరిష్కరిస్తానన్నారు. పి.నారాయణపురం, కరుట్లపల్లి, కడదరకుంట సచివాలయ పరిధిలో ఈ ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలకోసం రూ.80 కోట్ల వరకు ఖర్చు చేసిందని ప్రజలకు విశ్వేశ్వర రెడ్డి వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు తుప్పటి అశ్విని సర్పంచులు హనుమంత రెడ్డి, ఓబుళమ్మ, ఎంపీటీసీ సభ్యులు పద్మావతి, అగ్రి అడ్వైజరీ చైర్ పర్సన్ నిర్మలమ్మ, వైస్ ఎంపీపీలు దేవ , సుబ్బమ్మ, పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, నేతలు తుప్పటి హరీష్, నారాయణ రెడ్డి, మాధవ్ రెడ్డి, రామచంద్ర, ఆదినారాయణ, ఎంసీ ఆంజనేయులు, రాఘవ, ఎర్రిస్వామి, గంగాధర్, మదన్ మోహన్ రెడ్డి, రాజన్న గౌడ్, భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, అక్కులన్న, శంకరయ్య, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక

కూడేరు: మండలంలోని ఎంఎంహళ్లికి చెందిన టీడీపీ నేతలు గుజ్జుల రాజప్ప, పరమేష్, పి.నారాయణపురానికి చెందిన టీడీపీ నేతలు ఆదినారాయణరెడ్డి, అమరనాథ్ రెడ్డి మంగళవారం వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి విశ్వేశ్వరరెడ్డి పార్టీ కండువాలు వేసి, ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ రెడ్డి , పార్టీ నేతలు ఆదినారాయణ , ఎర్రిస్వామి, మాధవరెడ్డి, నారాయణ రెడ్డి , నాగిరెడ్డి పాల్గొన్నారు.


టీడీపీ నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న విశ్వేశ్వర రెడ్డి

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు


కొంగనపల్లి నుంచి పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే వైవీఆర్


ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన 25వ వార్డు టీడీపీ నాయకులు

గుంతకల్లుటౌన్: పట్టణంలోని 25వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు మధు, తిమ్మప్ప, శివతో పాటు 80 మంది వైఎస్సార్‌సీపీలోకి చేరారు. సోమవారం గంగానగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వైవీఆర్ వారందరికీ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఎంపీగా శంకర్‌నారాయణ, ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఫ్లయింగ్‌మాబు, రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ ఎం.వెంకటరెడ్డి, నాయకులు దేవేంద్రప్ప, దశరథరెడ్డి, ప్రసాద్, టెంకాయల వెంకటేష్, వడ్డేమోహన్, ధనుంజయ, రఘు, శేఖర్, శర్మస్‌బీ తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: మండలంలోని తిమ్మాపురం, కొంగనపల్లి, అయ్యవారుపల్లి గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. తిమ్మాపురానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు బాబూరావు, నాగాంజనేయులు, మురళి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఈడిగ రంగనాయకులు గౌడ్,ఈడిగ రాముడు గౌడ్, శంకర్ గౌడ్,బాల రంగడు గౌడ్,పరమేష్‌గౌడ్, లక్ష్మన్న గౌడ్, ఈడిగ రామాంజనేయులుగౌడ్, నాగాంజనయులు యాదవ్, కొండప్పయ్య గౌడ్, నారాయణస్వామి యాదవ్, ఆటో శంకర్ గౌడ్, నాగభూషణం గౌడ్, వాల్మీకి ధనరాజు, బండి శివ యాదవ్, శ్రీరాములు తదితర నాయకులు 30 కుటుంబాల సభ్యులతో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి. వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అలాగే కొండనపల్లిలో ఉరుకుందప్ప, నాగప్ప, జయ్యన్న, రంగస్వామి, సురేష్, విజయ్, సూర్యప్రకాష్, దస్తగిరి, హరి, తిక్కస్వామి, నాగరాజు, రంగ, తదితరులు 20 కుటుంబాల సభ్యులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అయ్యవారుపల్లిలో టీడీపీ నాయకుడు, నీటి సంఘం అధ్యక్షుడు హనుమేష్ రెడ్డితోపాటు ఆయన ఆధ్వర్యంలో హనిమిరెడ్డి, వెంకటేష్ రెడ్డి, రమణారెడ్డి, జయరామరెడ్డి తదితరులు 20 కుటుంబాల సభ్యులు వైఎస్సార్‌సీపీలో చేరారు. నాయకులు శివరామిరెడ్డి, నరోత్తమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన గజరాంపల్లి వాసులు

పామిడి: మండలంలోని పీ కొండాపురంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు సునీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన 30 కుటుంబాలు పార్టీ మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. అలాగే గజరాంపల్లికి చెందిన టీడీపీ నేత సీ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ ఎంపీటీసీ భర్త దివాకర్‌తో పాటు 25 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

గుత్తి: గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డుకు చెందిన సుమారు 30 టీడీపీ కుటుంబాలు మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరాయి. మాజీ ఎంపీపీ కోనా మురళి ధర్‌రెడ్డి, గుత్తి ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, కౌన్సిలర్ కృపా సుజాత, సీనియర్ నాయకుడు బింగి కిరణ్ బాబు సమక్షంలో టీడీపీ కుటుంబాలు ఖాతున్ బీ, దాదాబీ, వరలక్ష్మి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ పీరా, పట్టణ మహిళా కన్వీనర్ శ్రీదేవి, షఫి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం


కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీతోనే మైనార్టీల సంక్షేమం సాధ్యమని జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జీఎంఎస్ మీరం బాషా, పీఏసీఎస్ చైర్మన్ వడ్లో ఇక్బావలి, పార్టీ పట్టణ కన్వీనర్ పామిడి జాకీర్, కోఆప్షన్ సభ్యులు పామిడిసలీం, సీనియర్ నాయకులు మోమిన్ జిలాన్, బళ్లారి ఆసీఫ్‌లు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మైనార్టీ నాయకులు 'మైనార్టీలు మేల్కోండి – బీజేపీతో జత కట్టిన చంద్రబాబుకు బుద్ధిచెప్పి, జగనన్నకు అండగా నిలవండి' అని కోరుతూ ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. పార్టీ మైనార్టీ నాయకులు కపట్రాళ్ల బషీర్, అన్వర్, కణేకల్లు యూసుఫ్, యూనుస్, వడ్లషామీర్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

వైవీఆర్‌ను గెలిపించండి


ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ వీసీ నైరుతిరెడ్డి, మైమూన్, నిషితారెడ్డి

గుంతకల్లుటౌన్: గుంతకల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, ఎమ్మెల్యే చిన్నకుమార్తె నిషితారెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని 9వ వార్డులో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 9వ వార్డు పార్టీ నాయకులు మహమ్మద్ హుసేన్, మన్సూర్ అహమ్మద్, పాండు, పారిజన వేణు, మహమ్మద్, అబ్దుల్,మన్నన్, ప్రసాద్, మధు, దాదు, శంకర్, భాస్కర్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి


కొనకొండ్లలో ప్రచారం చేస్తున్న భువనేశ్వరి

వజ్రకరూరు: వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి భువనేశ్వరి ఓటర్లను కోరారు. మంగళవారం కొనకొండ్ల గ్రామంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ సోదరుడు మల్లికార్జున, వైఎస్సార్‌సీపీ నేతలు వెంకటరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, వడ్డే మహేష్, సుశీలారాణి, సుంకమ్మ, దాసరిగోవిందు, చందా చంద్రమ్మ, ఏసీ పార్వతమ్మ, సుశీలమ్మ, వశికెర రమేష్, డిష్ సురేష్, పార్వతి, జ్యోతిబాయి, కమలమ్మ, సురేంద్ర,నాగలక్ష్మి, వడ్డే చంద్రా, రంగనాథ్‌యాదవ్, చైతన్య కుమార్, వై.నారాయణరెడ్డి, కొనకొండ్ల సంజప్ప పాల్గొన్నారు.

వైవీఆర్‌ను గెలిపించడమే లక్ష్యం

గుంతకల్లు రూరల్: ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని మరోసారి అఖండ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యమని వలంటీర్లు అన్నారు. మంగళవారం మండలంలోని దంచర్ల గ్రామానికి చెందిన వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ శ్రీకాంత్ చౌదరికి అందజేశారు.

ట్యాంకర్లతో నీటి సరఫరా

వజ్రకరూరు: మండలంలోని బోడిసానిపల్లి, బోడిసానిపల్లి తండాలో ప్రజల దాహార్తి తీర్చడానికి వైఎస్సార్‌సీపీ నాయకులు ట్యాంకర్లతో నీరు సరఫరా చేశారు. మంగళవారం బోడిసానిపల్లి, బోడిసానిపల్లితండాలో ట్యాంకర్‌లతో తాగునీటిని సరఫరా చేశారు. స్థానిక నాయకులు మోనాలిసా, రవికాంతరెడ్డి, నల్లబోతులరాజు, రాకెట్లబాబు, వెంకటేశ్వరరెడ్డి, రమేష్, సికిందర్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో టీడీపీకి ఓటమి తప్పదు


ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ప్రణయ్‌రెడ్డి


కొకుంట్ల వద్ద హంద్రీనీవాపై నిర్మిస్తున్న వంతెనను చూపుతున్న యువనేత ప్రణయ్‌రెడ్డి

• గంగవరం ప్రచార సభలో యువనేత ప్రణయ్‌రెడ్డి

బెళుగుప్ప: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఈఎన్నికల్లో ఓటమి తప్పదని పార్టీ యువజన విభాగం రాయలసీమ జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం గంగవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. యువనేత ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా నాయకుడు విశ్వేశ్వరరెడ్డికి ఈ ఎన్నికల్లో గంగవరం ప్రజలు మంచి మెజార్టీ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీల సంఘం అధ్యక్షుడు పెద్దన్న, కన్వీనర్ మచ్చన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, పార్టీ రాష్ట్ర నాయకులు త్రిలోక్‌రెడ్డి, శివలింగప్ప, శ్రీనివాసులు, పాటిల్ నాగిరెడ్డి, గ్రామసర్పంచ్ రోజా, ప్రసాద్ నంజుడప్ప, రామాంజనేయులు, రమేష్, నరసింహప్ప, దశరథరాములు, గుడిసెరవి, చిన్నవీర, రఘు, జలీల్, సునీల్, ఎర్రిస్వాములు పాల్గొన్నారు.

కేశవ్.. నీ సొంత ఖర్చులతో బ్రిడ్జి నిర్మించావా?

ఉరవకొండ: కొకుంట్ల గ్రామం వద్ద హంద్రీనీవా కాలువపై ప్రభుత్వం నిర్మిస్తున్న వంతెనను పయ్యావుల కేశవ్ తన సొంత నిధులతో నిర్మిస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడం సరికాదని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి తనయుడు ప్రణయ్‌రెడ్డి అన్నారు. మంగళవారం హంద్రీనీవాపై నిర్మిస్తున్న వంతెన వద్ద విలేకరులతో మాట్లాడారు. హంద్రీనీవా 34వ ప్యాకేజీలో భాగంగా కొకుంట్ల వద్ద రెడ్డి వీరన్న కన్‌స్ట్రక్షన్స్ సంస్థ వంతెన పనులను చేపడుతోందన్నారు. వైఎస్సార్ హయాంలోనే రూ.70 కోట్లు ఈ పనులకు మంజురయ్యాయన్నారు. సీఎం జగనన్న సహకారంతో ఈపనులు జరుగుతున్నాయన్నారు. ఇది తెలుసుకోకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు. నిజంగా కేశవ్ సొంతూరుకు రోడ్డు కూడా వేసుకోలేని అసమర్థుడన్నారు. వంతెన నిర్మాణంలో పైసా ఖర్చు చేసి ఉన్నా.. తాను బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు.

నేడు ప్రణయ్ రెడ్డి ఎన్నికల ప్రచారం

కూడేరు: మండలంలోని ఉదిరిపికొండ తండా, మరుట్ల–3వ, మరుట్ల–2వ, మరుట్ల–1వ కాలనీల్లో వై. ప్రణయ్ రెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు ఎంపీపీ నారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

జగనన్న చెప్పాడంటే.. చేస్తాడంతే

• రెడ్డి కులస్తుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వైవీఆర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి అందులోని హామీలను వంద శాతం అమలు చేసి దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిన సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి చెప్పిందే చేస్తాడు..చేసేదే చెబుతాడని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. రాజకీయాల్లో విశ్వసనీయత, నిజాయితీకి జగనన్న నిలువెత్తు నిదర్శనమన్నారు. మంగళవారం శ్రీచైతన్య థియేటర్‌లో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేయడం తమకు ఇష్టం లేదన్నారు. టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే సీట్ల విక్రయం ద్వారా చంద్రబాబు సుమారు రూ.3 వేల కోట్లు అక్రమంగా సంపాదించాడన్నారు. ఎలాగో టీడీపీ గెలవలేదని తెలుసుకున్న చంద్రబాబు ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను అంగట్లో సరుకుల్లా అమ్మేశాడని విమర్శించారు. అరాచకాలు, దోపిడీ, భూ కబ్జాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా పేరు సంపాదించుకున్న గుమ్మనూరు జయరామ్ లాంటి వ్యక్తుల నుంచి ప్రశాంతతకు మారుపేరుగా నిలిచిన గుంతకల్లును రక్షించుకుందామన్నారు. వాల్మీకి బోయల మద్దతు వైఎస్సార్‌సీపీకే ఉందన్నారు. ఎంపీగా శంకర్‌నారాయణ, ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. గేట్స్ కళాశాల అధినేత్రి వి.కె.పద్మావతమ్మ, ప్రముఖ వ్యాపారవేత్త రాఘవరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్ మరోసారి సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం పట్టణ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ ఎం.వెంకటరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు సుంకిరెడ్డి, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యుగంధర్‌రెడ్డి, రెడ్డి సంఘం పెద్దలు రాఘవరెడ్డి, నందీశ్వర్‌రెడ్డి, జీపి.రామలింగారెడ్డి, సాయిమహేశ్వరరెడ్డి, మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి,గుత్తి గోవర్ధన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, పామిడి చెన్నకేశవరెడ్డి, రెడ్డి కులస్తులు, మహిళలు పాల్గొన్నారు.

విశ్వన్నకు బ్రహ్మరథం


ప్రజలకు అభివాదం చేస్తున్న విశ్వేశ్వరరెడ్డి

బెళుగుప్ప: మండలంలోని నక్కలపల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముందుగా స్థానిక షిర్డీసాయి ఆలయంలో పూజలు చేసిన అనంతరం రోడ్‌షో నిర్వహించారు. అనంతరం విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ నక్కలపల్లివాసుల ఆదరాభిమానాలు మరువలేనన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు గెలిపించుకోవడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలన్నారు. సర్పంచ్ ఊరువాకిలి రామిరెడ్డి, ఎంపీటీసీ వరలక్ష్మి, మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, పార్టీ వ్యవసాయ కమిటీ మండల అధ్యక్షులు ముత్యాలరెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రవీంద్రారెడ్డి, నాయకులు యు.రామిరెడ్డి, కే. కేశవరెడ్డి, చిలకల గోవిందరెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, మహేంద్రరెడ్డి, రామ్ మోహన్‌రెడ్డి, యు.నారాయణరెడ్డి, ముత్యాలరెడ్డి, కె. హనుమంతురెడ్డి, రామాంజనేయులు, ఎస్.రంగనాథరెడ్డినాయకులు వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఇంద్రావతిలో జన నీరాజనం


ఇంద్రావతిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న దృశ్యం

ఉరవకొండ: ఇంద్రావతిలో విశ్వేశ్వరరెడ్డి సతీమణి భువనేశ్వరి, వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌రెడ్డి మంగళవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సువర్ణ, పెద్దమూస్టురు వెంకటేష్, వెంకటేసులు, ప్రసాద్‌రెడ్డి, సురేష్, కె.సురేష్‌బాబు, రామాంజనేయులు, అశ్వర్థ్, పరంధామ, ప్రభాకర్, కృష్ణయ్య, సూరి, వన్నూరుస్వామి, ఉపసర్పంచ్ నాగరాజు, మా ర్కెట్ యార్డు చైర్మన్ సుశీలమ్మ, జడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, నేతలు అశోక్, తేజోనాథ్, చంద్రమ్మ పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

విడపనకల్లు: మండలంలోని పాల్తూరుకు చెందిన పది మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. మంగళవారం ఎంపీడీఓ కొండయ్యకు రాజీనామా లేఖలు అందించారు.

నేటి నుంచి పింఛన్ల పంపిణీ

కూడేరు: మండల వ్యాప్తంగా 5,723 మందికి గాను రూ.1.70 కోట్లు మంజూరైందని ఎంపీడీఓ ముస్తఫా కమల్‌బాషా తెలిపారు. 1,696 మందికి ఇంటి వద్దకే వెళ్లి నగదు అందిస్తారన్నారు.

ఎరుకుల పురుషోత్తంపై దాడి తగదు

ఉరవకొండ: నియోజకవర్గ ఎరుకుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఎరుకుల పురుషోత్తంపై ఈనెల 28న కొందరు దాడి చేయడం సరికాదని రాష్ట్ర కార్యదర్శి కోలేగుండ్ల శేఖర్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం స్థానిక ఎరుకుల సేవా సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ అధ్యక్షుడు సాకే వసంత్, వీరేంద్ర, శేషాద్రి, శంకరప్ప పాల్గొన్నారు.

సన్మానం

గుంతకల్లు: స్థానికి వైట్ హౌస్ మండపంలో సీనియర్ డీసీఎం ఆఫీస్ జనరల్ అసిస్టెంట్ రాధాకృష్ణ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ విప్ వై.శివరామిరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప, కౌన్సిలర్ బీకే రామచంద్ర, నాయకులు దశరథరెడ్డి, బీకే శివకుమార్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

గుత్తి: పట్టణంలోని ఓల్డ్ సీపీఐ కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త రమీజా(49) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది.

బైక్ పార్కింగ్ విషయంలో ఘర్షణ

గుత్తి రూరల్: మండలంలోని జక్కలచెరువు ఆర్ఎస్ గ్రామంలో ఇంటి బయట బైక్ పార్కింగ్ విషయంలో మంగళవారం ఇరువర్గాలు ఘర్షణ పడ్డాయి. దాడిలో రమణకు గాయాలు కాగా కుటుంబసభ్యులు వెంటనే గుత్తి ఆస్పత్రికి తరలించారు.

జగనన్నతోనే ముస్లిం మైనార్టీల అభ్యున్నతి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: దేశంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి పాటుపడుతున్న ఏకైక సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ముస్లిం మైనార్టీల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి ముస్లిం మైనార్టీలకు అమలు చేసిన 4 శాతం రిజర్వేషన్ ఫలితంగా నేడు పేద ముస్లీం,మైనార్టీల పిల్లలు ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో ఉన్నారన్నారు. అలాగే సీఎం జగన్ ముస్లింలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో ప్రాధాన్యత కల్పించారన్నారు. మౌజన్, ఇమామ్‌లకు వేతనాలు, హజ్ యాత్రికులకు రాయితీలు కల్పించిన ఘనత కూడా జగనన్నదేనన్నారు. ముస్లీం మైనార్టీలంతా వైఎస్సార్‌సీపీని ఆదరించాలని ఆయన కోరారు. ఈ ఎన్నికల్లో ఏమాత్రం పొరపాటు జరిగినా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు బాహాటంగానే చెబుతున్నట్లు రిజర్వేషన్లు రద్దయ్యే ప్రమాదముందన్నారు. మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని ఆయన కోరారు. అసాంఘిక కార్యకలాపాల ద్వారా గుంతకల్లును లూటీ చేయాలన్నదే టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ లక్ష్యమన్నారు. గుంతకల్లు ప్రశాంతంగా ఉండాలంటే ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డిని, ఎంపీగా శంకర్‌నారాయణలను గెలిపించుకోవాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఫ్లయింగ్‌మాబు, దూదేకుల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ హొన్నూర్‌వలి, మాజీ చైర్మన్ రామలింగప్ప, కౌన్సిలర్లు చాంద్‌బాషా, సుమో బాషా, పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి గఫార్‌ఖాన్, నాయకులు జమీల్, నూర్‌నిజామి, యూనస్, పీఎస్.మస్తాన్, యాకుబ్, మన్సూర్, యూసుఫ్‌ఖాన్, ఎం.ఎం.రహిమాన్, మౌలా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం


ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

గుత్తి: పట్టణంలోని జంగాల కాలనీ (17వ వార్డు)లో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గుత్తి ఇన్‌చార్జ్ శ్రీనివాస రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మంజునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి గుంతకల్లు ఎమ్మెల్యేగా వెంకటరామిరెడ్డి, అనంతరపురం ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, నాయకులు మధుసూదన్ రెడ్డి, గురు ప్రసాద్‌యాదవ్, రంగప్రసాద్‌రాయల్, సీవీ రంగారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, కందుల హేమలత, శామ్యూల్, అన్వర్, లాలు,జీపు రమణ, కౌన్సిలర్లు అశ్వరాముడు, మహబూబ్ బీ, వరదరాజులు, కేవీ రమణ, నరేష్,ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో వైఎస్సార్‌సీపీ దూకుడు

పామిడి: మండలంలోని రూరల్ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. మంగళవారం మండలంలోని పీ కొండాపురం, కాలాపురం, జీ కొట్టాల, దేవరపల్లి, ఓబుళాపురం, ఖాదర్‌పేట, అనుంపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేయాలని కోరారు. అలాగే గుంతకల్లు ఎమ్మెల్యేగా వై వెంకట్రామిరెడ్డి, అనంతపురం ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, సునీల్‌రెడ్డి, మూలి నాగేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు పెరమసాని చెన్నమ్మ, వై సూర్యనారాయణ, కే సుశీలమ్మ, నారాయణస్వామి, నక్కా ఓబులేసు, దామోదర్‌రెడ్డి, ఓబులేసు, బయపరెడ్డి, రంగనాయకులు, సిద్దయ్య, నారపరెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవరత్న పథకాలతో ఇంటింటా లబ్ధి


టి.కొత్తపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుత్తి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలతో ఇంటింటా లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తొండపాడు, టి.కొత్తపల్లి, వన్నేదొడ్డి, శ్రీపురం గ్రామంలో ఎమ్మెల్యే ప్రచారాన్ని చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ గ్రామాల్లో సచివాలయాలను నిర్మించి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చారన్నారు. సంక్షేమ పథకాల ద్వారా నేరుగా మహిళల ఖాతాలోకే నగదును జమచేశారన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ జగన్ సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. పక్క జిల్లా నుంచి వచ్చి ఇక్కడ పోటీ చేస్తున్న జయరామ్ సోదరులు ఎన్నికలు పూర్తికాక ముందే దౌర్జన్యాలకు పాల్పడుతూ గ్రామాల్లో అలజడులు సృష్టిస్తున్నారన్నారు. ఫ్యాన్ గుర్తుకు వేసి ఎంపీగా శంకర్‌నారాయణ, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, జెడ్పీటీసీ రాధిక, సర్పంచ్‌లు రుక్మిణమ్మ, రాజేశ్వరి, బేడల లక్ష్మీదేవి, రామలింగమయ్య, కర్లకుంట రమేష్‌నాయుడు, చిదంబరి, నాయకులు ప్రవీణ్‌కుమార్‌యాదవ్, పురుషోత్తంయాదవ్, రమణ, ఎస్సీ రంగయ్య, రాఘవేంద్ర, నవీన్‌కుమార్, కిరణ్, మహేష్, దేవేంద్ర, సూర్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరరెడ్డిని గెలిపించండి


7వ వార్డులో ప్రచారం చేస్తున్న ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ: విశ్వేశ్వరరెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తామని యువనేత వై.ప్రణయ్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని 7 వార్డు, గుంతకల్లు రోడ్డు, వడ్డే వీధిలో ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ నాయకులు వడ్డే ఆంజనేయులు, వడ్డే మోహన్, నాగరాజు, పచ్చిరవి, చెంగల మహేష్ తదితరులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితమ్మ, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, ఎరికుల శేఖర్, గట్టు ఎర్రిస్వామి, మిడతల చంద్రమౌళి, ఎంసీ నాగభూషణం, నిమ్మల వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ వడ్లషేక్షావలి, పామిడిసలీం, పామిడి జాకీర్, ఆసీఫ్, వడ్డే వీధికు చెందిన దత్తయ్య, వడ్డే శ్రీనివాసులు, వడ్డే వెంకటేసులు తదితరులు పాల్గొన్నారు.

2న ప్రణయ్‌రెడ్డి ప్రచారం

విడపనకల్లు: మండల కేంద్రంలో ఈనెల 2న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి తనయుడు ప్రణయ్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయసంకల్ప యాత్ర ఉంటుందని వైఎస్సార్‌సీపీ మాజీ సర్పంచు దేశాయ్ చంద్రనాథ్, యువజన నాయకులు దేశాయ్ సిద్దార్థ, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సుంకన్న, బీసీసెల్ నాయకులు కురుబ గిరిబాబు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో నాయకులు యువరాజు,నాగరాజు, ఉలిగన్న, జనార్దన రెడ్డి, మంగలి హనుమంతు, సూర్య నారాయణ,వలి, సూరి, అజిత్, నవీన్,బెస్త ఎర్రిస్వామి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నూతన కార్యాలయం ప్రారంభం


విడపనకల్లులో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

విడపనకల్లు: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నూతన కార్యాలయాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ కరణం పుష్పావతి, హనుమంతు, జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ బసన్న మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కరణం భీంరెడ్డి, రామాంజినరెడ్డి, రఘురాం, కేశన్న, తిమ్మరాజు, కురుబ రాజశేఖర్, భీంరావు, దేశాయ్ చంద్రనాథ్, దేశాయ్ సిద్దార్థ, గాజుల చిన్న వెంకటేశులు, బోయ ఓబుళేసు, కురుబ గిరిబాబు, మేకల రామాంజనేయులు, సుంకన్న, హనుమంతుయాదవ్, సత్తి, మంగలి హనుమంతు, నాగరాజు, ఉలిగన్న, యువరాజు, నవీన్, వడ్డే వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.